లా - లవర్ కామెంటు

సామాన్యజనుల వూహలెలావుంటాయి అంటే—పెట్టెలో వస్తువులుపెట్టి, పెట్టి ప్రతివాది యింటిలోని వొకగదిలో దాచుకు వెళ్ళినవెనుక, గదితాళం ఎవరు తీసుకువెళ్ళినా, గదిలో దొంగలు పడకుండా చూచేపూచీ ప్రతివాదిమీదనే వుంటుందనుకుంటారు పాపం! తనయొక్క యితరయింటి భాగంను, తన సామాన్నూ, తన వస్తువుల్నీ ఏలా కాపాడుకుంటూ వుంటాడో ఆలాగే ఆ గదినిన్నీ కాపాడుతూవుంటాడనే నమ్ముతారు. దొంగలుపడి ఎత్తుకుపోయినారన్నా, వస్తువులు పోయినాయిఅన్నా, ప్రతివాది పూచీ అంతమాత్రంచేత వదలిపోదని, అతడు తనయింట్లో తనకు తెలియకుండా, తనయొక్క జాగ్రతనుకూడా అతిక్రమించి, దొంగలుపడి ఎత్తుకుపోయినారని చూపించవలసి వుంటుందని ఊహిస్తారు. "గదితాళం తాళంగానేవున్నా గదికి బొక్కెట్టి వస్తువులెవళ్లో పట్టుకుపోయినా" రనడానికి వల్లా?

అయినా స్త్రీలు పరాయి యిళ్ళల్లో వస్తువులు చేయించుకోవడం ఏమిటి?

.... .... .... .... ....

## మరువాడ

రంగారావు కళాశాలావిద్యార్థి. పరీక్షలయి విశాఖపట్నం నుంచి తనూరు ప్రయాణమౌతూ, మళ్ళీ యేంతోచిందో ఆవూరివాడే సహాధ్యాయి మఠో డుంటే, వాడికి తన సామానూఅదీ ఒప్పచెప్పి, "మా యింటికి

జేర్చరా యీ పుస్తకాలూ, పెట్టీ: మా వాళ్ళతో చెప్పు రెండు రోజుల్లో వస్తున్నా" నని పలికేడు. ఆ స్నేహితుడు "ఏమిరోయి నేనేం Gaurd ని అనుకున్నావా? లోకంలో అందటి సామాన్లు Break-van లో పడేసి తీసికొని పోతూవున్నట్టు తీసికొని పోయి వొప్పజెప్పడానికి" అన్నాడు.

"నిజంగా లోక—గార్డు అయితే మానవుడు God అంత వాడు: తెలుసునా? నీవు కావు కనుకనే నా వొక్కడి సామాను తీసుకు వెళ్ళమంటూ వున్నాను. ఈ వసతి భవనంలో వున్న అందటి సామాన్లు తీస్కు-వెళ్ళమంటూవున్నానా? తెలుసుకో. ఏదో బుద్ధిపుట్టి యెక్కడకో వెడుతూవున్నాను. ఎన్నాళ్ళు—నీవు బడ్డువి. ఎన్నాళ్ళు ఎన్నిపరీక్షలకు చదివినా నీకేం తల నొప్పి, మెడనొప్పి, మొల్నొప్పి, ఏమీరావు. నాకు వెధవది విన్నను Chemistry Practical చేసేసరికి వెధవ Gasses ముక్కులోకెక్కి-పోయి Brain most dull అయిపోయింది. తక్షణం Change కావాలనిపిస్తోంది. ఒక Out of the way place కు run up చేసి fresh rustic breeze ఊపిరి తిత్తుల్లోకి Pump up చేసి కొని గాసెస్ displace అయినాక యిల్లు చూడాలనుకుంటా. యీ గాసెడ్ బ్రెయిన్‌తో ఇంటికెళ్ళానా అంటే

I may talk nonsense with my father and mother, bride and maid, cow and cat, kith and kin you see! you understand! you realise what I mean! Are you offended because I called you బడ్డువి: no! you shan't. "Bud" from English if converted to Telugu means only మొగ్గ. A budding lawyer they call; it conveys simply an idea that you are an energitic young chap. I never intended offending you in any way. Convert yourself quick. Bud! Bud! Bud! This bed, this is my trunk; these are my books."

పైనైచక్కెం మాటలన్నీ వింటూ స్నేహితుడు చిరునవ్వు నవ్వుతూ "inverted brain" గాడివి నీవేమంటే యేమిటికాని" అని రంగారావు సామాను తన సామానుతోపాటు బండిలో పెట్టుకుని బండివానితో చెబుతూ "రంగా! మఱి మీవాళ్లు మారంగ దెక్కడి కెళ్ళాడంటే ఏం చెప్పమంటావ్" అని అడిగాడు.

"Say you want that news for your sake my good god! మా వాళ్ళడిగితేన నే excuse ఎందుకు? నీవు లోకానికి గార్డువి ఏల్లాగో లోకానికి మాం వొకడున్నాడన్న సంగతి నీకు తెలుసునా? తెలియకపోతే యిప్పుడు తెలుసుకో. ఆ universal మామగారింటికి వెళ్ళానని చెప్పు" అన్నాడు రంగారావు నిజంగా రంగారావుకి మతిపోయిందనుకున్నాడు. స్నేహితుడు, అనుకొని మరి జాప్యం చేస్తే తనకూడా మతిపోతుందేమో యని, "ఏడువు నీ యేడుపు నీవేడువు. ఈ సామాను మీవాళ్ళ కొప్ప జెప్పి రెండురోజుల్లో వస్తాడు మీవాడని చెప్తా. అంతేనా చెప్పాలి సింది" అని స్నేహితుడు నిష్క్రమించేడు.

రంగారావు వసతిభవనం తన గదిలో వొంటరిగా కూర్చున్నాడు. అతడు తనచొక్కా జేబులోంచి యోశుభలేక పైకితీసి చూచుకొంటూ వున్నాడు. అందులో వున్న పెళ్ళికూతురు పేరు "ఇందుమతి" ఆ పేరుచ్చరించుకొంటూ స్వగతంలో కాస్సేపడ్డాడు. "హే! ఇందుమతీ!" అని నిట్టూర్పు పుచ్చేడు. పెళ్లైయుంటే మాత్రం వెళ్ళి చూడకూడదూ? ఇంకా కాపరానికి వెళ్లుండదు. అక్కడే వుంటుంది. ఎన్నాళ్లోఅయి చూచియున్నాను దాన్ని. అప్పటికి బొత్తిగా చిన్నపిల్ల. అంచేతప్పుడు నాతో

బువ్వాలాటా దాగుడుమూతా అన్నీ ఆడుకొనేది. ఇప్పుడాడు తుందా అలా ? ఆడదు ! ఎందుకు వెళ్ళడం ?—వెడితేతప్పేం ? తలిదండ్రులున్న పిల్ల. చిన్నప్పుడు వాళ్ళే ఆతలిదండ్రులే నన్నా పిల్లను వేళాకోళం చేయమంటూ వుండేవారు. ఆ పిల్లచేత నాతో పరాసికా లాడించేవారు. ఇప్పు డాడిస్తారా అలా ? ఇప్పుడు దాని బుగ్గట్టుకు నన్ను నులుపుమంటారా ?—దాన్ని నా ముక్కట్టు గిల్లమంటారా ? — nonsense ఈ వితర్కింపంతా ఎందుకది నైన్‌కంట్రీసైడ్. ఆ పిల్ల తండ్రి మా తండ్రి తల్లికి వరసకు మేనమఉది అనేవారు. అయితే నాకేమవుతాడూ అంటే చినతాత అని పిలమనేవారు. కాని ఆ చినతాత భార్య అంటే పిల్లతల్లి మఱోవరసనంటే మా తల్లివైపు నుంచి చూస్తే మా తల్లికి వేలు విడిచిన ఆడుబిడ్డల్లో పెద్దప్ప. అంటే నన్ను పెద్దత్తయ్యా అని పిలవమనేవారు. ఆవిణ్ణిబట్టి చినతాతయ్యను పెదమామయ్యా అంటేనో అనేవాణ్ణి. అంటే అందఱూ చినమామయ్యా పెద్దత్తయ్యా అనమనేవారు. ఊ పెద్దమామయ్యా చిన్నత్తయ్యా అంటానని అర్చేవాణ్ణి. ఒక్కొక్కప్పుడు వినేవాళ్ళ చెవులు గళ్ళడిపొయ్యేవి. తుదకీ లకలొకలన్నీపడలేక వాళ్లోమాటు మా వూరొస్తే వాళ్ళూరెడతా నన్నాను. ఆ వూరెళ్ళడాని కేడ్చేను. ఏవూరంటే ఆ పిల్లూరన్నాను. వెళ్ళాను. ఆ విధంగా అది నైన్ కంట్రీసైడ్ అయిపోయింది. well well ఇప్పుడెక్కడి కెళ్ళావూ అంటే పిల్ల వూరికంటే బాగుంటుందా ? ఉండదు. నైన్‌కంట్రీ సైడ్కు అంటే బాగుండేటట్టుంది" అని అదో విభ్రాంతిమై కుర్చీలోంచి లేచినవాడై, టోపీపెట్టుకొని జోడు తొడుక్కొని ఆ గదిలో చిత్తు ప్రశ్నోత్తరాల కాగితాలు తన్నుకుంటూ

"Never to return
To sit for exam
sweet sweet auburn !
yours I am"

అని ఈలేసుకొంటూ ఓదారిపట్టేడు. "మరువాడ" అతగాని గమ్యస్థానము.

"మరువాడ" న్నది భూగోళపటమ్మీదదడ్డ గీట్లు నిలువు గీట్లు గీసికొని గళ్ళల్లో కళ్లుపెట్టుకు చూస్తే కనబడదు. అది యూహాగోళమ్మీద నిదానించుకోవాలి. పనసచెట్లు, కొబ్బరిచెట్లు, అంటుమామిడిచెట్లు దేశవాళీమామిడి చెట్లు, జామిచెట్లు. దాడిమ చెట్లు, ఇట్లాంటి పండ్ల చెట్లతో కాసి మోసి మోసి గుమాయిస్తూ వుంటుంది—ఏ ఋతువూ ఏ మూలా—ఊరి వీధుల్లోనే చెట్లు. చెట్లనుబట్టి వీధులుగాని వీధుల్ని పట్టి చెట్లుగావు అక్కడ. ఇళ్ళ కప్పులు మీదా కప్పుల మధ్యనుండి కొబ్బరి చెట్లు తాడిచెట్లు, ఒక్కొక్కచో ఈతచెట్లూ — అక్కడా గ్రామనివాసులకు చెట్లంటే అంతప్రియం. వీట్లమ్మసిగగోసిరిట్ల ఇళ్లైనానీడకే చెట్లైనానీడకే ఓ చినుకడితే నానిపోతామా ? అంతట్లోకే, కాస్తెండ కాస్తే వరుగై పోతామా ? ఇంతట్లోకే," అనేరకం ఆవూరి జన సామాన్యం. ఆ వూరును పుచ్చుకొని ఓ చిన్న సెలయేరు జిల జిలా మిలమిలా ప్రవహిస్తూ వుంటుంది. కుఱ్ఱకాలంతా అక్కడే ఆట అక్కడే పాట. దాన్నుంచే వాళ్ళు తొక్కు పల్కులు నేర్చుకున్నా తప్పటడుగులు కూడ్చుకున్నా.

ఆలాంటి పల్లియలోకి రంగారావు తిరిగి అడుగు పెట్ట డంలో అతని కెన్నెన్నో జ్ఞాపకం వచ్చాయీ అంటే ఆశ్చర్యం లేదు. చూచింది చాలా యేళ్లైకైనా. మొహం వాచి వచ్చినట్లొచ్చి

యుండడంచేత పేపబెత్తపు పొదలాపడితే వాటిజువ్వోటి విఱుచుకొనేవాడు, చీమ చింత చెట్లాపడితే ఆ జువ్వెట్టి ఓకాయ రాలగొట్టి వలుచుకు తినేవాడు. ఈలాగ్గా కాలక్షేపం చేసుకుంటూ ఆతననుకొన్న యింటి కనుకోకుండా పగలు వుదయం జాంపొద్దెక్కేసరికి జేరుకున్నాడు. వీధిగుమ్మం మెట్లెక్కి లోపలి నడవలో కడుగు పెట్టినాడు.—

పాఠకులకు బాగా అవగాహన కావడానికాయింటి పటం వేసి చూపిస్తే మంచిదనుకుంటా.




అ—వీధిగుమ్మం మెట్లు, ఆ—నడవ, ఇ—పడకగది ఈ—లోపలరుగు, ఉ—వంటయిల్లు, ఊ—సామానుగది, ఋౠ ఌౡ—పూలవనం, ఎఏఐ—పళ్ళతోట, ఒ—నుయ్యి, ఓ—మఱుగు పెఱడు, ఔ—వెనకవీధి గుమ్మం, అం, అః—వీధి అరుగులు.

“అ” అనే మెట్లెక్కి రంగారావు “ఆ” అనే నడవలోకి వెళ్ళేసరికి “ఈ” అనే అరుగు మీదొక పడుచు పడేను

పదారేళ్ళది కూర్చుని బియ్యమేరుతూంది. లంగా కట్టుకుంది. చక్కంగా పవిటేసుకుంది. మొత్తమ్మీద నాజూగ్గా కనిపిస్తూ సాంగంగా చూచేవాళ్ళు మోజుపడకమానర్రా అన్నట్టుంది. ఘట్టిదీ, బెట్టుదీ కూడా.

మొదట్లో రంగారావు అదే ఆ పిల్ల అని అనుకొన్నాడు. అతగాని అడుగుసవ్వడి విని బియ్యమేరుతూన్న దల్లా చేట్లో చెయ్యి చేట్లోవుండగానే అది కళ్లెత్తి రంగారావు కేసిచూసి తొంగరి రెప్పలు ఆడించి మళ్ళీ రెండు బియ్యపు మెటికెలు కోడించి, ఆ చేటల్లాపెట్టి యాదాలాపంగా సవరించుకుంటూంది. యిఖ లేదామనో యేమో. రంగారావప్పటి కప్పుడే అడ్డంగా “ ఉ ” అనే వంటింటి గుమ్మం దరిశేడు. “ ఎవరండీ ? ” అంది పడుచుది. “ నేను ! మా మామ యింట్లో లేడూ ? ” అన్నాడు మనవాడు.—“ లేరు. చెరువుకు నీళ్ళకెళ్ళారు పెఱటిదార్ని వంటిల్లు లోపల గొళ్ళెమేసుకుని ” అంది. ఆ మాటవింటూ చేతి యులకొద్ద రంగారావు వంటింటి ఈవలి గొళ్ళెముచ్చు కాడిస్తూ గొళ్ళెమేసి, “ ఇ ” అనే గదికేసి చూస్తూ నడిచి లోపల తన కోటు తగిలించు కుందామనో ఏమో ఆ గది గొళ్ళెం తీస్తూ “ మా అత్తో ? ” అన్నాడు. “ ఆమె పరమపదించారు. ఇప్పటి కెనిమిది నెలలైంది ” అంది చిన్నది. “ అయ్యో పాపం ! నాకు తెలియదే ? ” అని అనుకొంటూ తీసిన గొళ్ళెంమళ్ళీ నెయ్యకుం డానే తన చేయి తనచొక్కా జేబులోనికి జొనిపి పైకి శుభలేఖ తీస్తూ “ ఆ ” అనే నడవ వెలుగులో నిల్చి యోరగా “ ఋభూ ఖా ” నే పూలవనంలోకి చూపు విసరుతూన్నట్టుండిపోయి, “ వారమ్మాయి యుండాలి ? ” అన్నాడు. “ ఆ అమ్మాయి గారత్తారింటి క్కాపరానికెళ్ళే ” రంది, పణతి రంగారావు వాలకం ఊరకే చూస్తూ.

రంగారావు "పెళ్లైన వెంటనే తల్లిపోయి యుండాలి ఇందుమతికి—పాపం—మాం వొక్కడే వండుకు తింటూ వున్నట్టుంది. అయినా ఈ పడుచు ఎవరో తెలుసుకు మరీ వెడితే మంచిది. కేవలం మాం వొక్కడూ వుంటూ వున్నట్టు లేదు అని "నీవేమవుతావు ఆయనకు" అన్నాడు. ఆ పడుచు సిగ్గుసిగ్గుగా నవ్వుకుంటూ "నన్నుంచుకున్నారు. ఆయనగారు భార్యా పోయినప్పట్నుంచి. పాతానిమనిషి నేమీకాను" అంది. రంగారావు O say so నైస్ కంట్రీసైడ్! కాస్సేపుండి తిరిగి వచ్చేను." అని మళ్ళ మొగంగా తిరిగేడు. పడుచది "మీక్కూడా దేవతార్చనకు బూలుకోసి వుంచుతా" అంది పూలవనంలోకి జారుతూ. "మాంవక్కోసే పువ్వుల్లో ఒకటిలా ఇస్తే చాల్నాకు వేరేకోయనక్కర్లేదు" అన్నాడు రంగారావు గిరుక్కున వెనక్కి చూచి పడుచది "గులాబిపువ్వు ఇది రేకులూడేను" అని చిన్న రెమ్మతో ఆకులతో ఓ పువ్వు అందిచ్చింది. రంగారావు రెమ్మ త్రుంచి కిందపారేసి, పువ్వుమాత్రం తన జేబు బొత్తంబొత్తలో పెట్టుకుంటూ "మాంవను నా కోసం బియ్యంపొయ్యొద్దను. ఇప్పుడే వచ్చేను" అని ఎక్కడన్నా వంటపూటిండ్లు అవూళ్లో వుంచే మెఱుగు. మాంవను కష్టపెట్టడమెందుకని యను కొన్నట్టుగా వెళ్ళిపోయినాడు.

పడుచు ఆ క్రిందపడ్డ రెమ్మ చూడకుండానే మరి నాలుగు పువ్వులు దేవతార్చనకని కోసి, తిరిగి ఎప్పట్లాగ బియ్యం దగ్గర కూర్చుని అవన్నీ పోగుచేసి కొలుస్తూవుంది. యజమాని "ఔా" అనే వీధినే "ఎఏఐ" అనే పెరట్లోకివచ్చి అలా "ఉ" అనే వంటింటిలో మంచినీళ్ళు దించుకుని "ఏమే పిల్లా! ఏరేసేసేవే

బియ్యం? కోసేసేసేవే పువ్వులు?" అన్నాడు. తలుపు తియ్యబోతూ తలుపు వచ్చిందికాదు. "ఏమే గొళ్లెం మేసుకూ౯చున్నావు తియ్యి" అన్నాడు. పడుచుది "ఈ" అనే అరుగు మీదనుంచే "గొళ్ళెమేవిటండీ? ఆరేసేరు కాబోలు" అంది. "తియ్! ఆరెవరు" అన్నాడు "ఒ" అనే నుయ్యి "ఓ" అనే మరుగు పెరటికంటా మారుమ్రోసేలాగు. పడుచుది తీస్తూ "ఎవరూ లేరు" అంది. బ్రాహ్మణు డీవలకు వచ్చి "ఇ" అనేగది గుమ్మంకేసి చూచేడు. గది తలుపు దానిది తీసివుంది.—"ఆ తలుపు గొళ్ళెం తీసివుందేం?" అన్నాడు. "ఆయనగానా తీసేరేమో" అంది. "ఎవరన్నాడు?" బ్రాహ్మడు వీధిగుమ్మం కేసి యిటూఅటూ చూచి. పడుచుది "బియ్యం పొయ్యద్దన్నారు మిమ్మల్ని" అంది. బ్రాహ్మణుడు నడవలోకో- అడుగుపెట్టే సరికి గులాబిరెమ్మ కాలికిందపడి చీమకుట్టినట్టైంది. "ఈ అల్లరేమిటి?" అన్నాడు. పడుచుది, "వారు పువ్వంది పుచ్చుకోవడంలో రెమ్మ విఱక్కొ౯ట్టినారు కామోసు తుడ్చివేస్తానులేండి" అని చీపురుకట్ట తీస్తోంది.

ఆపాళంగా బ్రాహ్మడు దుర్వాసుడి లాగైపోయి—"మాదచ్చోద్" అని రెండు గుమికీలు దాన్ని పొడిచి "ఘోముండా! ఎవడే వచ్చింది. చీపురు కట్టుచ్చుకేం చేస్తావు? దొంగముండా" అని వీధిలోగ్గెంట బొయ్యేడు. కుఱ్ఱది—యెదురుదిరిగి "ఏమండో! నన్నుంచుకున్నారుగాని పెళ్ళాడలేదు. మీరు పెడితే ఉండేదాన్నిగాని కొడితే వుండేదాన్నిగాను. ఇదిగో చీపురుకట్ట, నన్ను వెళ్ళిపొమ్మంటే వెళ్ళిపోతాను." అంది. "విన్నెవరెళ్ళి పొమ్మంటున్నారు? రండా! నీవు చూసిందెవరో

వార్ని నాక్కూడా చూపించు! అందాకా నీక్కూడెట్టను. ఎవరో గొళ్ళెం వేశారు. ఎవరో గొళ్ళెం తీశారు. ఎవరో విజిచేరు. కజిచేరు అంటావు. "కులటా! లంజా!" అన్నాడు. పడుచుది "ఏమయ్యో! ఖర్మం జాలక లంజతనానికి ఒడిగట్టిన వాళ్ళంతా దొంగతనానిక్కూడా వొడిగడతారనుకుంటున్నావో ఏమో? మాకూ ఉచ్ఛ్వాస నిశ్వాసాలతోపాటు విశ్వాసంకూడా వుంటుంది. పొరుగూరాయనెవరో వస్తే నేనూళ్ళన్నీ వెతుక్కుంటూ తీసుకు రానా? వీదో పూరి పుడ కక్కర్లే! నీవు బతికుండగా నాకు— ఇదిగో చీపురుకట్ట" అని గిరాటేసింది. చిందర వందరయ్యేటట్టు బ్రాహ్మడు గుడ్లెఱ్ఱచేస్తూ జందెం చీపుర్లో చిక్కడేటట్టు చీపురు ఎత్తుకుంటూ "ముండా! నే బతికున్నప్పుడు అంటే నా చావు చూస్తావా నువ్వు?" అన్నాడు. "ఆ! ఈ విల్లు (మరణ శాసనం) ను బట్టి నీవు వ్రాసిన విల్లునుబట్టి అప్పుడు దావాచేసి వెయ్యిమందివి పెట్టుకువుంటాను ఈ యింట్లో" అంటూ వెళ్ళి పోయింది. అది—పాపం విల్లు అనేది శాశ్వత పట్టా అనుకొని— "అం" అనే అరుగు దిక్కుగా రుసరుస లాడుకుంటూ పోయిం దదెక్కడికో!—

బ్రాహ్మణుడు—"ఫోముండా! అదా నీ ధైర్యం నేనింకో వీలువ్రాస్తే నీ దగ్గఱున్నది నాలుకగీసికోడానికన్నా పనికిరాదు." అని యింట్లోనుంచి వెంటనే సిరాబుడ్డి కలం తీసికొని వచ్చి వీధి అరుగుమీద మరో మరణశాసనం అందరూ చూస్తూవుండేటట్టుగా వ్రాస్తూ దారిపొయ్యే వాళ్ళల్లో ఒకరిచేత సాక్షి వ్రాలు చేయించి రెండో వానికోసం "అః" అనేదిశగా చూచేడు. రంగారావటూ ఇటూ తిరిగి వంటపూటిల్లు కానక తిరిగి వస్తూ వున్నాడు.

"ఎవరది? రంగారావా? ఎప్పుడొచ్చేవు? ఎంత పొడగరి వైనావు? దీనిమీద ముందుకొస్త సాక్షీ వ్రాలెట్టు" అన్నాడు. రంగారావు సాక్షీవ్రాలుచేసి అందులో ఆస్తిఅంతా ఇందుమతికి వ్రాయడంచూసి "ఏమిల్లా డమాను ఫిరాయించింది?" అన్నాడు. బ్రాహ్మణుడు కూసుముండ, పాచిరండ, పోతే ఎవరికి? రా! లోపలికిరా! వండుకుంటూ చెప్తా" అన్నాడు. రంగారావు అంతా నాటకంలా విన్నాడు. తానోపరోక్షపు మనిషల్లే. తన కూ్కడా ఓ తవ్వెడు బియ్యం పోయించుకొని మామతో భోంచేసి "లే ఇందుమతి అత్తారింటి కెడదాం. మన కెందుకొచ్చిందీస్వయం పాకం?" అన్నాడు. "నన్ను కూతురు చూస్తుందోయ్! తిన్నగా?" అన్నాడు. బ్రాహ్మణుడు "ఆస్తి వ్రాసిచ్చాక చూడకేం?" అన్నాడు రంగారావు. ఇద్దరూ కలిసి ఇంటి తలుపు లన్నీ తాళాలతో బిగించి, ఇందుమతి అత్తవారింటికి ప్రయాణ మైనారు.

గుడిసేటి దానిక్కాకుండా మాంవ ఆస్తి మాంవ కూతురికి తెప్పించిన తన ప్రతాపం తన దారి పొడుగునా తనలో తాను చెప్పుకుంటూ ఇందుమతిని జ్ఞాపకం చేసుకుంటూ ఆమె కళ్లెల్లా వుండేనో తనకూ ఆమెకూ ఆ వెంటనే ఆ వూళ్లో పెళ్ళైతూవుంటే నని అనుకొనేడు.—Impossibile—

Hindu Society
Never to return
To nice country-side
I,ve to unlearn
Her eyes too wide.

అని ఈలేసుకుంటూ నడిచేడు, రంగారావు—ఇందుమతిని మఱచిపోవడమే, అతని గొప్పఅనుభవము.

.... .... .... .... ....